
**ప్రజల మాట ప్రగతి బాట**





అంకిరెడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కేసీఆర్ పాలనలో పల్లెలు ప్రగతి బాట

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 14 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పల్లెలు ప్రగతి బాటలో పయనిస్తున్నాయని రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య అన్నారు. మంగళవారం కొండపాక మండలం అంకిరెడ్డిపల్లె, దర్గా గ్రామాల్లో భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మిషన్ భగీరథ ద్వారా చాలా గ్రామాల్లో నీటి గోస తీర్చిన సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. గజ్వేల్‌ను ఎవరూ ఊహించని విధంగా సీఎం కేసీఆర్ అభివృద్ధి చేశారని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనను మెచ్చి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. తెలంగాణకు సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షురాలు చిట్టి మాధురి, ఎంపీటీసీల మండలాధ్యక్షుడు చింతల సాయిబాబాగౌడ్, మాజీ ఎంపీపీ అనంతుల పద్మానరేందర్, బొద్దుల కనకయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంబటి బాలచందర్, దోమల ఎల్లంయాదవ్, యాదంరావు, దర్గా సర్పంచ్ పిడిశెట్టి శ్రీనివాస్, అంకిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ నర్సింహులు, పీఏసీఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, వెంకటేశం, వెంకటేశ్ పాల్గొన్నారు.

## పల్లెను పట్నం చేసిన కేసీఆర్‌కే మా ఓటు




ముట్రాజ్‌పల్లిలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్లు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 14 : మా ముట్రాజ్‌పల్లిని పట్నం చేసిన సీఎం కేసీఆర్‌కే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముట్రాజ్‌పల్లి గ్రామస్తులంతా ముక్తకంఠంతో నినదించారు. మంగళవారం ముట్రాజ్‌పల్లి 17,5వ వార్డుల కౌన్సిలర్లు దుంబాల లక్ష్మీకిషన్‌రెడ్డి, శ్యామలా మల్లేశం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముట్రాజ్‌పల్లిలో డబుల్‌రోడ్డు, సీసీ రోడ్లు, రింగురోడ్డుతోపాటు అన్ని విధాలా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌కే ఓటు వేస్తామని గ్రామస్తులు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయలకు చెప్పడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. జై బీఆర్ఎస్, జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు భానుప్రసాద్, నాయకులు నర్సింహులు, జానీమియా, మల్లేశం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షం

మర్కూక్, నవంబర్ 14 : సీఎం కేసీఆర్‌తో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పాములపర్తిలో ఉద్యమ నాయకుడు నరేందర్‌రెడ్డి, హరిపంతులు, ముదిరాజ్ మండలాధ్యక్షుడు మ్యాకల కనకయ్య, జడ్పీటీసీ మంగమ్మారామచంద్రంతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను రూపొందించారన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



పాములపర్తిలో ప్రచారం చేస్తున్న మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్

## ప్రభుత్వ హామీతో నామినేషన్లు వెనక్కి తీసుకున్నాం

గజ్వేల్, నవంబర్ 14: ప్రభుత్వం ఇచ్చిన స్పష్టమైన హామీతోనే తాము వేసిన నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నట్లు హైదరాబాద్ వట్టినాగులపల్లిలోని శంకర్‌హిల్స్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్స్ సభ్యులు రవికుమార్, కుమారస్వామి, సీతారాం, తిరుపతిరెడ్డి, ఉషశ్రీ, సరోజినీ, కృష్ణకుమారి, జయలక్ష్మి తెలిపారు. మంగళవారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి వేసిన నామినేషన్‌లో మంగళవారం 28 మంది అభ్యర్థులు విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడంతోనే నామినేషన్లు విత్‌డ్రా చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శంకర్‌హిల్స్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్స్ సభ్యులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న శంకర్‌హిల్స్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

# రైతు బాంధవుడు కేసీఆర్‌ను గెలిపించాలి

**ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీరవీందర్**

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 14 : రైతు బాంధవుడు కేసీఆర్‌ను గెలిపించాలని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీరవీందర్ ప్రజలను కోరారు. మంగళవారం కుకునూరుపల్లి మండలం మాతుపల్లిలో సర్పంచ్ బచ్చల మహిపాల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవీ రవీందర్ మాట్లాడుతూ దళితుల భూమి కబ్జా చేసిన ఈటల రాజేందర్.. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈటలను బీఆర్ఎస్ నుంచి ఎందుకోసం సస్పెండ్ చేశారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసన్నారు. బాధితులు రోడ్డు ఎక్కడంతో కలెక్టర్ అధ్యక్షతన కమిటీ వేసిన ప్రభుత్వం వారు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఈటలను పార్టీ సస్పెండ్ చేసిందని, దీన్ని కప్పిపుచ్చుకోవడం కోసమే మతతత్వ బీజేపీలో చేరి విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు బాగుండాలంటే బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ కట్టబెడుతాయని చెప్పారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయని కేంద్ర ప్రభుత్వానికి ఓటు రూపంలో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణారవీందర్, మంగోల్ సర్పంచ్ కిరణ్‌కుమార్‌చారి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లగిశెట్టి కనకయ్య పాల్గొన్నారు.



మాత్‌పల్లిలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న దేవీరవీందర్, సద్గుణారవీందర్, నాయకులు

## ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మండల సమన్వయకర్త రవీందర్‌రావు**



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పేర్యాల రవీందర్‌రావు

ములుగు, నవంబర్ 14 : ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, మండల సమన్వయకర్త డాక్టర్ పేర్యాల రవీందర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని తున్కిబొల్లారంలో డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా, ప్రధాన కార్యదర్శి బాబుగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే గజ్వేల్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని, కేసీఆరే సీఎం కావాలన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెం దిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ లావణ్యాఅంజన్‌గౌడ్, జడ్పీటీసీ జయమ్మాఅర్జున్‌గౌడ్, బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచ్ పావని, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గణేశ్‌గుప్తా, లింగారెడ్డి, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం

గజ్వేల్ అర్బన్, నవంబర్ 14 : సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గజ్వేల్ 18వ వార్డులో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. మరోవైపు పట్టణంలోని 6వ వార్డు సంగుపల్లిలో కౌన్సిలర్ బబ్బూరి రజిత, వార్డు అధ్యక్షుడు జోడు ప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్సీ సంతోష్‌గుప్తా, సీనియర్ నాయకులు నర్సింగరావు, మల్లేశం, నాయకులు భిక్షపతి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రమోద్, నరేందర్, వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.



గజ్వేల్ 18వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి



గజ్వేల్ : జాలిగామలో ప్రచారంలో చేస్తున్న నాయకులు

## గడప గడపకూ సంక్షేమ ఫలాలు

గజ్వేల్, నవంబర్ 14: తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు గడప గడపకూ తీసుకెళ్లాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు పార్టీ శ్రేణులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని జాలిగామలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. ప్రతి గ్రామంలో పాఠశాల, అంగన్‌వాడీ భవనాలతోపాటు సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, కుల సంఘాల భవనాలు నిర్మించుకున్నామని తెలిపారు. ఎన్నికల్లో కేసీఆర్‌కు లక్ష ఓట్ల మెజార్టీ అందించాలంటే అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కార్యకర్తలు ప్రతిఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశం గౌడ్, రైతుబంధు సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, దయాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, సర్పంచ్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికల జోష్

గజ్వేల్, నవంబర్ 14 : మండల పరిధిలోని మక్తమసాన్‌పల్లి గ్రామానికి చెందిన 40 మంది యువకులు మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, సర్పంచ్ వెంకటేశ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు ఫహీం, రమేశ్‌గౌడ్, శివకుమార్, కరుణాకర్, భానుప్రసాద్, షఫీయొద్దీన్ పాల్గొన్నారు.



మండల అధ్యక్షుడు మధు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు